## ఆకట్టుకుంటున్న హస్తకళలు

ఎల్బీనగర్ : సరూర్ నగర్ ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో స్వదేశీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వదేశీ హస్త కళల ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటున్నది. అన్ని వయస్సుల వారి అభిరుచులకు అనుగుణంగా ఆధునిక ఫ్యాషన్ డిజైన్లతో జమ్మూకాశ్మీర్ ఎంబ్రాయిడరీ సారీస్, ధర్మవరం, వెంకటగిరి, గద్వాల, పోచంపల్లి పట్టుచీరలను సైతం సరసమైన ధరలకు అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.డ్రెస్ మెటీరియల్స్ కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. హరియనా బెడ్ కవర్లు, కుషన్ కవర్లు, కుర్తిస్ పెయింటింగ్, హ్యాండి క్రాఫట్స్‌ను డిస్కౌంట్ ధరల్లో అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వివాహిత అదృశ్యం


పరశురాం గీత

మన్సూరాబాద్, ఆగస్టు 24: సోదరుడికి రాఖీ కట్టేందుకు వచ్చిన ఓ వివాహిత నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అదృశ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఫలక్‌నుమా జంగమేట్‌కు చెందిన పరశురాం గీత (35) ఈనెల 19న నాగోల్, జైపురికాలనీ, నువ్వులబండలో నివాసముండే సోదరుడు కుతాడి రాజుకు రాఖీ కట్టేందుకు వచ్చింది. రాఖీ కట్టిన అనంతరం సాయంత్రం 4 గంటలకు బస్సులో జంగమేట్‌కు బయలుదేరి వెళ్లిన ఆమె అక్కడికి చేరుకోలేదు. గీత ఆచూకీ కోసం పలు ప్రాంతాలతో పాటు బంధువులు, మిత్రుల ఇండ్లల్లో వెతికినా జాడ తెలియరాలేదు. సోదరుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక సాయం..


వివాహానికి ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్, ఆగస్టు 24: నిరుపేద కుటుంబంలో జరుగుతున్న ఓ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూతనిచ్చింది. నగరానికి చెందిన సింగారం జంగయ్య, శాంతల కుమార్తె లావణ్య వివాహం ఇటీవల నిశ్చయమైంది. సదరు కుటుంబ ఆర్థిక పరిస్థితిపై కొందరు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం పెళ్లి కూతురు లావణ్యకు పుస్తె, మట్టెలు, చీర, గాజులను అందజేశారు.

## రేపు శ్రీమైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

సైదాబాద్, ఆగస్టు 24 : శ్రీమైసమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బింగి నరేందర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మలక్‌పేట అక్బర్ టవర్ మైసమ్మ తల్లి విగ్రహ, ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు.

# ఉద్యోగ మేళాలను సద్వినియోగపర్చుకోవాలి


జాబ్‌మేళాకు హాజరైన యువతకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కంపెనీల ప్రతినిధులు

మలక్‌పేట, ఆగస్టు 24: నిరుద్యోగ యువత ఉద్యోగ మేళాలను సద్వినియోగపరుచుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. చాదర్‌ఘాట్‌లోని ఇంపీరియల్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన గ్రాండ్ జాబ్ మేళాకు స్పందన లభించింది. పెద్దసంఖ్యలో నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాబ్ మేళాను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ మేళాను పలు బహుళజాతి కంపనీల ప్రతినిధులు హాజరై 400మంది యువతీయువకులకు ఆఫర్ లెటర్లను ఇచ్చినట్లు తెలిపారు. మలక్‌పేటలోని యువతకు ఐటీ సెక్టార్‌ను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు మలక్‌పేటలో ఐటీ టవర్లను శాంక్షన్ చేయించి గతేడాది నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మినాజుద్దీన్, సాలం షాహిద్, నాయకులు అబ్రార్, సైపుద్దీన్ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో విద్యార్థులు

బడంగ్‌పేట, ఆగస్టు24 : బడంగ్‌పేట లార్డ్ స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. స్కూల్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి కృష్ణుని, గోపికల గత చరిత్రలను తెలియజేశారు. ప్రధానో పాధ్యాయులు రామిడి సంతోశ్, ఇన్‌చార్జి రేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**సైదాబాద్** : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సైదాబాద్‌లోని గీతాంజలి విద్యాలయ ప్రీ ప్రైమరీ, కేం బ్రిడ్జి పాఠశాలల్లో శనివారం జరిగిన వేడుకల్లో విద్యార్థులు సందడి చేశారు. శ్రీకృష్ణుడి, గోపికల వేషాలను ధరించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, కేంబ్రిడ్జి పాఠశాల అధినేత కె. శంతన్‌కుమార్, ప్రిన్సిపాల్ ఝూన్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చంపాపేటలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో శ్రీ కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలలో చిన్నారులు

**చంపాపేట** : శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా చంపాపేటలోని మం డల ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచిరెడ్డి అనంతరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చిన్న కృష్ణుని, గోపికల వేషధారణలో వచ్చి అలరించారు. అనంతరం నిన్నారులను ప్రధానోపాధ్యాయుడు అనంతరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రాంరెడ్డి, పురేందర్‌రెడ్డి, జి. రజిత, అజిత, ఎన్. రజిత, వినయ్‌కుమార్, జ్యోతి, కావ్య తదితరులు పాల్గొన్నారు.






శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో సందడి చేస్తున్న వివిధ పాఠశాలల చిన్నారులు

## జాతీయ రహదారి విస్తరణ పూర్తి చేయిస్తాం


పనామ చౌరస్తా వద్ద జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలిస్తున్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్

మన్సూరాబాద్, ఆగస్టు 24: విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయించి వాహనాదారుల ఇబ్బందులను తొలగిస్తామని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పనామ చౌరస్తాలో చేపట్టిన పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆయన శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు చేసిన విజ్ఞప్తి మేరకు పనామ చౌరస్తా, సుష్మ చౌరస్తా, హయత్‌నగర్‌లో పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్లను నిర్మించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేత రూ. 250 కోట్లను అదనంగా మంజూరు చేయించడం జరిగిందన్నారు. పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ నిర్మాణాల వలన రోడ్డుకు ఇరు వైపుల ఉండే వ్యాపారులకు ఎలాంటి నష్టం వాటిల్లదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జాతీయ రోడ్డు రవాణ శాఖ ఏడీజీ రాజీవ్‌సింగ్, తెలంగాణ రీజినల్ ఆఫీసర్ ఎస్‌కే. పుష్ప, ఎస్ఈ ధర్మారెడ్డి, డీఈ వెంకటేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, నాయకులు చింతల సురేందర్‌యాదవ్, కళ్లెం రవీందర్‌రెడ్డి, మొరిశెట్టి సంతోష్‌గుప్త, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మందికి మేలు


లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ దయానంద్‌గుప్త

ఎల్బీనగర్, ఆగస్టు 24 : సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో నల్గొండకు చెందిన నర్సింహకు రూ. 55,500, న్యూ మారుతీనగర్‌కు చెందిన సిద్ధయ్యకు రూ. 39,000, కొత్తపల్లికి చెందిన సైదులుకు రూ. 30, 000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ అందజేశారు.

## కబడ్డీ పోటీల్లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ


జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

మన్సూరాబాద్, ఆగస్టు 24 : విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించే విధంగా శిక్షణనిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్ తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని కాకతీయ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల రంగారెడ్డి జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రైవేటు పాఠశాలల కబడ్డీ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన టీమ్ సభ్యులను శనివారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరిమళ, రాధ పాల్గొన్నారు.

## రహదారులకు మరమ్మతులు


బ్యాంకు కాలనీలో రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, ఆగస్టు 24 : వర్షాలతో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. గాయత్రినగర్ బ్యాంకు కాలనీలో దెబ్బతిన్న రోడ్లకు శనివారం ఆయన మరమ్మతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చాలా కాలనీల్లో రహదారులు దెబ్బతిన్నాయన్నారు. దీంతో ప్రతి రోడ్డుకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, సత్యనారాయణ, శ్రీనివాస్, రవికుమార అశోక్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా తాగునీటిని సరఫరా చేయాలి


జలమండలి అధికారులకు వినతి పత్రం సమర్పిస్తున్న ప్రజలు

**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 24** : దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉచితంగా నీరు సరఫరా చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరారు. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్, ఖుషీగార్డెన్, శివానందపురి, వెస్ట్ గాంధీనగర్ కాలనీలకు చెందిన ప్రజలు శనివారం ప్రగతినగర్ పార్కులో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నీటి సరఫరాపై ఆయా కాలనీలకు ఉచితంగా నీరు సరఫరా చేయాలని తీర్మానించారు. అనంతరం జలమండలి అధికారులను కలిసి ఉచితంగా నీరు సరఫరా చేయాలని, బకాయిలు మాఫీ చేయాలని వినతి పత్రం అందజేశారు.

# డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచాలి


అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

చంపాపేట, ఆగస్టు 24: డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలు పరిశుభ్రంగా ఉండేటట్లు అధికారులు చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ విషయమై శనివారం డివిజన్ వార్డు కార్యాలయంలో పలు విభాగాల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. త్వరలో రానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఛిద్రమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని అన్నారు. వాటితో పాటు డ్రైనేజీ వ్యవస్థతో దుర్గంధంగా ఉండే ఏరియాల్లో మురుగు సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ అధికారులు పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. డివిజన్‌లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వాటర్ బోర్డు అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రధానంగా సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్‌లో గుర్రపు డెక్కను తొలగించటంతో పాటు రాత్రి వేళల్లో కట్టపై తిరిగే గంజాయి బ్యాచ్‌లపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడ కుండా చూసేందుకు తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియాసుల్తానా, ఎస్ఐ గంగాధర్‌రెడ్డి, ఇంజినీరింగ్ డీఈ కార్తీక్, వాటర్ వర్క్ డీజీఎం సన్యాసిరావు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధికి చర్యలు


ఉప్పల్ నల్లచెరువును సందర్శించి పనులను పరిశీలిస్తున్న జడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్

**రామంతాపూర్,ఆగస్టు 24** : ఉప్పల్ నల్లచెరువును శనివారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సందర్శించారు. చెరువు అభివృద్ధి కోసం శనివారం స్థానిక కార్పొరేటర్ రజితతో కలిసి ఆయన పరిశీలించారు.నల్లచెరువులో అభివృద్ధి పనులతో పాటు చెరువు పరిరక్షణకు చేపట్టాల్సిన పనులకు సంబంధించిన నిధులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ ఈఈ హరికృష్ణ, ప్రాజెక్టు ఈఈ రోహిణి, డీఈ రవీందర్, వాక్ గ్రీనరీ ప్రాజెక్టు అధికారి అఫ్రోజ్, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఈఈ నర్సింగ్ రావు, డీఈ సరిత, ఉప్పల్ డీసీ ఆంజనేయులు, ఈఈ నాగేందర్, మైత్రేయి, నాయకులు లక్ష్మణ్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, అనిల్ కుమార్, భాస్కర్, రాఘవేందర్, హనుమం త్, ప్రశాంత్‌రెడ్డి, నవీన్ పిరంబిపాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

**మల్లాపూర్, ఆగస్టు 24**: మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఎంటమాలజీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఎంటమాలజీ సిబ్బందికి సూచించారు. డివిజన్ పరిధిలోని సూర్యనగర్ ప్రభుత్వ,బస్తీ దవాఖానలో వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ రమేశ్, కనకరాజు, నర్సింహ, స్థానిక నాయకులు పీఆర్ ప్రవీణ్, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

**మేడ్చల్, ఆగస్టు 24** : మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గురు స్వాములు రాజేశ్వర గురుస్వామి, కృష్ణమూర్తి గురుస్వామి నేతృత్వంలో పూజలు నిర్వహించారు. మహాభిషేకం, అర్చన, నివేదన, అలంకరణ, హార తి, మంత్ర పుష్పం, పడిపూజలు చేశారు.


పూల అలంకరణలో అయ్యప్ప స్వామి

## ప్రియదర్శినికాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

మన్సూరాబాద్, ఆగస్టు 24: మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి ప్రియదర్శినికాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని శనివారం కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కల్మెకొలన్ శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి. నరసింహ, ప్రధానకార్యదర్శిగా కె. సురేంద్రకుమార్, సంయుక్త కార్యదర్శిగా ఆర్. బుచ్చిరెడ్డి, కోశాధికారిగా ఆకవరం వెంకటరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం. సోమ్లానాయక్, కార్యనిర్వాహక కార్యదర్శిగా వై. శంకర్ నియమితులయ్యారు.

## వ్యాపార రంగంలో ఉన్నతస్థాయికి ఎదగాలి


ఐసీఐ నూతన కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

వనస్థలిపురం, ఆగస్టు 24 : వ్యాపారం చేసేవారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం వనస్థలిపురంలో జరిగిన ఐసీఐ కమిటీ ఎన్నిక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో రాణించేందుకు ఐసీఐ సంస్థ శిక్షణ ఇస్తుందన్నారు. అనంతరం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గంపా నాగేశ్వర్‌రావు, నందకిశోర్, నాగలక్ష్మి, సువిధ, శ్యామ్‌సుందర్, నీరజ్, నవీన్, సతీశ్ పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలి

కీసర,ఆగస్టు 24: మండలంలో స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. కీసర మండలంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, మండలంలోని భోగారంలో సర్వే నంబర్ 283లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Mr. MUBARAK AHMED GHOURI S/O. HAMEED AHMED GHOURI,** has entered into agreement of sale to purchase Plot Nos. 56 & 57 Part, In survey No. 86, Adm. 241.66Sq. Yards or 202.05 Sq. Mtrs. Janapriya Engineers Syndicate, Situated at Badangpet Village, (Saroor Nagar Mandal Old) Balapur Mandal, Under Badangpet Municipality, R.R. Dist., from its owner **Rayabharam Madhukar S/o. R. Prabhakar,** and my client has paid substantial earnest advance sale consideration. If any person/s Institution/s, having any claim, right, title, Objections etc., pertaining to the said house may approach to my office with all relevant documents within **one week** from this publication otherwise my client shall proceed to complete the formalities for registration of Sale Deed thereafter no claims shall be entertained in any manner under any circumstances.

Sd/- **MOHAMMED MAHBOOB** Advocate
Off: # 18-8-215/A, Riyasath Nagar,
Saidabad, Hyderabad-59,
Mobile: 9393545958/9010324490

**హెచ్చరిక ప్రకటన**

దిగువ తెలిపిన భూమికి సంబంధించి నా క్లయింట్ తరపున సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయున దేమనగా, **దాదువాయి అంజయ్య** నా క్లయింట్ యొక్క తండ్రి మరియు అతను రక్షిత కౌలుదారు మరియు నా క్లయింట్ మరియు తన సోదరీమణులు స్వర్గీయ **దాదువాయి అంజయ్య** కుమార్తెలు, శ్రీ సలివేంద్ర వీరమణి, తండ్రి దాదువాయి అంజయ్య, భర్త సోమేశ్వర్ స్వామి, నివాసం: గట్టుపల్లి గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి, నా క్లయింట్ మరియు ఆమె కుటుంబ సభ్యులు మన్సాన్‌పల్లి గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద గల, సర్వే నెం.35లో **ఎక.10-13 గుంటలు, సర్వే నెం.36లో ఎక.8-03 గుంటలు, సర్వే నెం.38లో ఎక.16-10 గుంటలు, సర్వే నెం.85లో ఎక.16-12 గుంటలు, సర్వే నెం.86లో ఎక.10-25 గుంటలు, మొత్తం ఎక.61-20 గుంటల** విస్తీర్ణపు మెట్ట భూమికి అసలు యజమానులు మరియు స్వాధీనదారులు మరియు న్యాయవారసులు, దిగువ షెడ్యూల్ ఆస్తిలో తెలిపిన విధంగా మొత్తం భూమి తమ మరణించిన తండ్రి ద్వారా పొందారు. ఆస్తి వివరాలు దిగువనీయబడినవి.

**ఆస్తి షెడ్యూల్: ఐటం నెం.1: మన్సాన్‌పల్లి గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా**, టిపిఎస్ వద్ద గల మెట్ట భూమి యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** భూపాల్ రెడ్డి, అడివి రెడ్డి భూమి, **దక్షిణం:** విఠల్ రెడ్డి, పోచిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి భూమి, **తూర్పు:** రోడ్, **పడమర:** మంగలి జంగయ్య, కిష్టయ్య, నారాయణ భూమి. సదరు ఆస్తికి సంబంధించి ఫైల్ నెం.D/2547/2021లో మహేశ్వరం మండలం వద్ద తహశీల్దార్ సమక్షంలో ఒక పిటిషన్ దాఖలు చేయబడినది పెండింగ్‌లో ఉన్నది మరియు పైన తెలిపిన పిటిషన్‌కు సంబంధించి నా క్లయింట్లు ప్రతివాదులుగా ఉన్నారు. మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద తహశీల్దార్, మండల్ ఆఫీస్ సమక్షంలో సదరు దావా పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది మూడవ పార్టీలు నాక్లయింట్లను మోసగించుటకు మరియు వారికి నష్టం కలిగించడానికి పైన తెలిపిన ఆస్తిని ఇతరులకు విక్రయించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని నా క్లయింట్‌కు తెలియవచ్చింది. అందువల్ల సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా, పైన తెలిపిన సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఇందులో తెలిపిన ఇతరులు మరియు మూడవ పార్టీలతో కూడా ఏవిధమైన లావాదేవీ/ అమ్మకం ఒప్పందం/ GPA/ MOU/ అగ్రిమెంట్/ డీల్ కుదుర్చుకోరాదు. ఈ హెచ్చరిక ప్రకటనను కాదని ఏవైనా వెంచర్స్ ఇందులో తెలిపిన మూడవ పార్టీలతో మరియు మూడవ పార్టీలతో ఏవిధమైన లావాదేవీ/ అమ్మకం ఒప్పందం/ GPA/ MOU/ అగ్రిమెంట్/ డీల్ కుదుర్చుకున్నచో, అది వారి స్వంత నష్టపూచీకత్తుపై అలా చేసినట్లవుతుంది మరియు నా క్లయింట్ మరియు తమ సోదరీమణులు దానికి బాధ్యత వహించరు.

సం/- **వి.ప్రభాకర్ రెడ్డి,** అడ్వకేట్
హైదరాబాద్, సెల్: 9000153091

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ-ధర్మాదాయ శాఖ
**శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి దేవస్థానం**
గ్రా॥ సాహెబ్ నగర్, మం॥ హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.

**No. STASD/2024,** **బహిరంగ వేలం ప్రకటన** **తేది: 20-08-2024**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! **తేది: 02-09-2024, సోమవారం రోజున ఉ॥ 10.00 గంటలకు** శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి దేవస్థానం, సాహెబ్ నగర్ గ్రా॥, హయత్ నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా ఆలయ ప్రాంగణంలో దేవాదాయ-ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో హాజరయిన వారి సమక్షంలో ఈ క్రింది హక్కునకు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున, ఆసక్తి గలవారు సదరు సమయానికి హాజరై బహిరంగ వేలం పాటలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| క్ర.సం. | వేలం వివరములు | వేలం పాట కాలపరిమితి | డిపాజిట్ రూపాయలు |
|---|---|---|---|
| 1. | కొబ్బరికాయలు మరియు పూజాసామగ్రి అమ్ముకొను హక్కు | తేది: 11-10-2024 నుండి 10-10-2025 వరకు | రూ. 25,000/- |

బహిరంగ వేలంపాటలో పాల్గొనువారు నిర్ణీత డిపాజిట్‌ను నగదు రూపంలో దేవస్థాన కార్యాలయంలో చెల్లించవలెను.

సం/- **కార్యనిర్వహణాధికారి**